కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఘనంగా పాపన్న జయంతి

వర్ధన్నపేట: ఇల్లందలో పాపన్నకు నివాళులర్పిస్తున్న కార్మికులు

ఖిలావరంగల్, ఆగస్టు 18: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం పాపన్న 374వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని కలెకర్ అన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, యువత మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు.

బహుజనులు ఏకం కావాలి

నర్సంపేట/రాయపర్తి/గీసుగొండ/వర్ధన్నపేట/పర్వతగిరి: సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావాలని గౌడ సంఘం నర్సంపేట అధ్యక్షుడు గిరగాని సాంబయ్యగౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు సోల్తి సారయ్యగౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ, కౌన్సిలర్ శీలం రాంబాబు, కార్యదర్శి తాళ్లపల్లి కుమారస్వామి, కోశాధికారి కోల వెంకటేశ్వర్లు, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి చంద్రమౌళి, వల్లాల శ్రీహరి, గిరగాని చంద్రమౌళి, కొయ్యడి కొమురయ్య, గంప రాజేశ్వర్, మాచర్ల ఐలుమల్లు, జూలూరి సత్యేందర్, దొమ్మటి సంతోష్, చుక్క కనుకయ్య, గండి రాము పాల్గొన్నారు. రాయపర్తిలోని రాజీవ్ చౌరస్తాలో పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం మండల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రతిభ పురస్కార గ్రహీత నిధులు పెదగోని ఉప్పలయ్య, వెంకటవరప్రసాద్, బొమ్మెర శ్రీనివాస్, కోతి కల్యాణ్, పులి శ్రీనివాస్, గాజుల కరుణాకర్, పెదగోని సందీప్, కక్కెర్ల రాకేశ్, అభిషేక్, సతీశ్, ప్రశాంత్, పవన్ పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని మచ్చాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు సారంగపాణి, శ్రీనివాస్, రమేశ్, రజినీకాంత్, యుగేంధర్, అనిల్, రాజలింగం, పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లందలో జరిగిన పాపన్న జయంతిలో సంఘం ప్రతినిధి సమ్మెట లక్ష్మీనారాయణ, సభ్యులు పాల్గొన్నారు. పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో నాయకులు రాంబాబు, బండి సతీశ్, శేషయ్య, ఎం సుదర్శన్, లక్ష్మణ్, సాంబయ్య, నర్సింగం, కాంతయ్య, జలంధర్, శ్రీనివాస్, చంద్రయ్య, వెంకటేశ్, వడ్లకొండలో పట్టపురం ఏకాంతం, రాజు, బాల్యరాజు, ఎల్లాగౌడ్, ప్రభాకర్, ప్రకాశ్, ఎల్లయ్య, శ్రీధర్, రమేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి కాంగ్రెస్ అడ్డంకి

- రూ. 50 కోట్లు వెనక్కి
- ఇది రాజకీయ కుట్రలో భాగమే..
- ఎమ్మెల్యే దొంతి సమాధానం చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఆగస్టు 18: నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మోకాలడ్డుతోందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ఉండాలని, ఒక ప్రభుత్వం తీసుకొచ్చిన మంచి కార్యక్రమాలను మరో ప్రభుత్వం కొనసాగించాలని సూచించారు. నర్సంపేట అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ. 50 కోట్లు మంజూరు చేస్తే, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము తీసుకొచ్చిన నిధులతో పనులు చేయడం ఇష్టంలేకే ఎమ్మెల్యే దొంతి రాజకీయ కుట్ర చేస్తుండడంతో డివిజన్‌లో 11 నెలలుగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. నిధులు తీసుకురాకపోగా గత నిధులను వెనక్కి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి హుకుం జారీ చేసిన అసమర్థ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అని ఎద్దేవా చేశారు.

కేసీఆర్‌ను ఒప్పించి, మెప్పించి..

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి, మెప్పించి మూడు జీవోల ద్వారా సుమారు రూ. 50 కోట్ల నిధులను తాను తీసుకొచ్చానని పెద్ది గుర్తుచేశారు. ఎస్‌డీఎఫ్ 2023-24 జీవో నంబర్ 369 ద్వారా 187 పనుల కోసం రూ. 7.22 కోట్లు, ఎస్‌డీఎఫ్ 2023-24 జీవో 452 ద్వారా 102 పనులకు రూ. 18.95 కోట్లు, ఎస్‌డీఎఫ్ 2023-2024 ప్రొసీడింగ్ నంబర్-384 ద్వారా 533 పనులకు రూ. 17 కోట్లు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. రూ. 20 లక్షలు నల్లబెల్లి, నెక్కొండ, ఖానాపురం, చెన్నారావుపేటలో సెంట్రల్ లైటింగ్ కోసం, రూ. 16.75 కోట్లతో నియోజకవర్గంలో 187 మసీదులు, చర్చిలు, ఆలయాల అభివృద్ధికి కేటాయించినట్లు వెల్లడించారు. రూ. 17 కోట్లు 179 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల అభివృద్ధి, సీసీ రోడ్లు, అన్ని కుల సంఘాలకు కమ్యునిటీ భవనాలు, తాగునీటి వసతి, రైతు వేదికలు, పాఠశాలల అభివృద్ధికి కేటాయించామని వివరించారు. రూ. 43.17 కోట్ల నిధులను 827 రకాల అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చానన్నారు. సుమారు రూ. 50 కోట్ల నిధులను వినియోగించకుండా వెనక్కి పంపి నర్సంపేట డివిజన్ అభివృద్ధికి కాంగ్రెస్ అడ్డుకుంటోందని పెద్ది ఆరోపించారు.

దొంతిది అవగాహన రాహిత్యం

కేసీఆర్ ప్రభుత్వం 2023-24 బడ్జెట్ ఆమోదించి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచే తాను మూడు జీవోల ద్వారా రూ. 50 కోట్లు తీసుకొస్తే.. వాటిని రద్దు చేశారని, అదే బడ్జెట్ నిధుల నుంచి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలకు రూ. 10 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయిస్తే ఎలా చెల్లుబాటు అయ్యాయో కాంగ్రెస్ సర్కారు సమాధానం చెప్పాలని పెద్ది డిమాండ్ చేశారు. రూ. 10 కోట్ల నిధుల కోసం రూ. 50 కోట్లను వెనుక్కి పంపిన ఘనుడు ఎమ్మెల్యే దొంతి అని విమర్శించారు. ఇదేం పాలన అని, మాధవరెడ్డిది అవగాహన రాహిత్యమని ఎద్దేవా చేశారు. ప్రజలు ఆలోచించాలని కోరారు. మార్పు కోసం ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధిని వెనక్కి తీసుకెళ్లేందుకు కుట్రలు చేయడం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో డివిజన్‌ను అద్భుతంగా అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా.. తెచ్చిన నిధులను వెనక్కి పంపిస్తోందని విమర్శించారు. కుట్రలు చేస్తున్న ఎమ్మెలేను నిలదీయాలని ప్రజలను కోరారు.

పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేయాలి

ఓటుహక్కును వినియోగించుకున్న ఈగ మల్లేశం

వర్ధన్నపేట, ఆగస్టు 18: పద్మశాలీల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అఖిల భారత పద్మశాలీ సంఘం మాజీ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం కోరారు. మండలకేంద్రంలోని అరబిందో పాఠశాలలో ఆదివారం పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారి ప్రత్యక్ష పద్ధతిలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక నిర్వహించి అన్ని కులాలకు ఆదర్శవంతంగా నిలుస్తున్నట్లు చెప్పారు. దేశంలోని పద్మశాలీలను సంఘటితం చేస్తూ పద్మశాలీ సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో సంఘం ప్రతినిధులు మార్త సారంగపాణి, పెద్దూరి సంజీవరావు, రాజ్‌కుమార్, ప్రభాకర్, పాశికంటి రామచంద్రం, అమృతం వెంకటాద్రి, ఆడెపు శ్రీనివాస్, ప్రకాశ్, వడిచర్ల సాంబశివుడు, పసునూరి సంజీవ పాల్గొన్నారు.

పొంగులేటిని కలిసిన అధికారులు

ఖిలావరంగల్, ఆగస్టు 18: జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని జిల్లా అధికార యంత్రాంగం ఖిలావరంగల్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది. పలు అభివృద్ధి పనుల్లో పాల్గొనేందుకు ఆదివారం రోడ్డుమార్గంలో వరంగల్‌కు చేరుకున్నారు. అనంతరం హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు వెళ్లేందుకు కోటలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, ఈస్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం, ఖిలావరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు కలిసి వీడ్కోలు పలికారు.

అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ

ఖానాపురం, ఆగస్టు 18: అశోక్‌నగర్‌లో బొడ్రాయి పండుగ సందర్భంగా నేతకాని కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం భూలక్ష్మి, శ్రీలక్ష్మి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం బొడ్రాయికి పూజలు చేశారు. కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ బాధ్యులు ముంజాల సాయిలు, జినుకల సురేశ్, ఇర్కు కోటేశ్వర్‌రావు, నేతకాని కుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడి కుటుంబానికి చేయూత

గిర్మాజీపేట, ఆగస్టు 18: తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు, దుర్గేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్, జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు ఎలకంటి సతీశ్ ఇటీవల మరణించారు. ఆదివారం అర్బన్ తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ పులి రమేశ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు కడారి రవి, గన్నారపు కుమార్, కూచన రమేశ్, రాజేంద్రచారి, పోలెపాక జాన్సన్, జన్ను అరుణ్, ఎం రవికుమార్ పాల్గొన్నారు.


రోహిత్‌రెడ్డి-భావనారెడ్డి దంపతులను ఆశీర్వదిస్తున్న ఎర్రబెల్లి

వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం

రాయపర్తి, ఆగస్టు 18: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. కొండూరు మాజీ సర్పంచ్ కర్ర సరిత-రవీందర్‌రెడ్డి కుమారుడు కర్ర రోహిత్‌రెడ్డి-భావనారెడ్డి వివాహం హనుమకొండలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని దుబ్బతండాకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు దేదావత్ సిద్ధార్థనాయక్-రజిత వివాహానికి హాజరయ్యారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి, మండల నాయకులు రంగు కుమార్, గారె నర్సయ్య, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, చెవ్వు కాశీనాథం, చిట్యాల వెంకటేశ్వర్లు, తిరుమల మాడభూషణ రంగాచార్యులు, కుందూరు యాదగిరిరెడ్డి, వేణు, నర్సయ్య, సత్యనారాయణ, సోమనారాయణ, జగన్‌నాయక్, మేఘ్యానాయక్, హరి నాయక్, ఉపేందర్‌నాయక్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు

గిర్మాజీపేట, ఆగస్టు 18: ఉపకార వేతనాల కోసం దివ్యాంగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి హైమావతి తెలిపారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఆగస్టు 31లోగా, ఇంటర్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే వారు అక్టోబర్ 31లోగా www.depwd.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలనికోరారు.

26న పైడిపల్లిలో వైద్య శిబిరం

కాశీబుగ్గ, ఆగస్టు 18: వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని రచ్చబండ సెంటర్‌లో ఈ నెల 26న మెగా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను యిర్మియా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ సత్య శారద, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణను కలిసి ఆహ్వానించారు. పైడిపల్లి, ఆరెపల్లి, కొత్తపేట ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

21న కల్లెడకు త్రిపుర గవర్నర్

పర్వతగిరి, ఆగస్టు 18: మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ వనిత అచ్యుతా పాయ్ జూనియర్ కళాశాలకు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఈ నెల 21న రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో నిర్మించిన ఉపాధ్యాయుల నివాస సముదాయాన్ని ఆయన ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ జనార్దన్ కోరారు.

సైన్స్ ల్యాబ్ ధ్వంసం

ఖిలావరంగల్, ఆగస్టు 18: వరంగల్ 17వ డివిజన్‌లోని స్తంభంపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించి మద్యం తాగారు. అనంతరం ల్యాబ్ రూంలోని పరికాలను ధ్వంసం చేశారు. ఫర్నిచర్‌ను చెల్లాచెదురు చేసి మద్యం సీసాలను పగులగొట్టారు. ఈ మేరకు ఉపాధ్యాయులు గీసుగొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ. 9 లక్షల విలువైన ఐఎఫ్‌బీ బోర్డులు స్కూల్‌లో ఉన్నాయని, ఈ ప్రాంతంలో పోలీసుల గస్తీ ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ల్యాబ్‌లో ధ్వంసమైన వస్తువులు

రాఖీలు కడుతున్న మహిళలు

ఆర్యవైశ్యుల రాఖీ వేడుకలు

గిర్మాజీపేట, ఆగస్టు 18: వరంగల్ మేదరివాడలోని ఆర్యవైశ్య మిత్ర బృందం కార్యాలయంలో అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ సమక్షంలో ఆర్యవైశ్య మిత్ర బృందం మహిళలు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహాసభ కార్యదర్శి వంగేటటి అశోక్‌కుమార్‌కు మహిళలు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి దొడ్డా మోహన్‌రావు, అల్లాడి వీరభద్రయ్య, సానిక రమేశ్, పల్లా పరమేశ్వర్, ఇమ్మడి శ్యామ్‌బాబు, సురేందర్, చిన్నాల సురేశ్, నీరుకుళ్ల ఆంజనేయులు, గార్లపాటి సంతోష్, మాడిశెట్టి రాంప్రసాద్, మంచాల విజయ్, నూతన్, యాదా రవి, చొల్లేటి కిషన్, సీతారాం, శ్రీరామ్, రవీందర్, చొల్లేటి కళావతి, సుప్రియ, ధనలక్ష్మి, సంపూర్ణ, జ్యోతి, శ్రీదేవి, ముక్త జ్యోతి, శారద, దుబ్బ స్వరూప, లిఖిత పాల్గొన్నారు. అలాగే, 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి మహిళలకు రాఖీలు, స్వీట్లు అందించారు.

వరంగల్ చౌరస్తా: ఎంజీఎం హాస్పిటల్‌లో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు

కళ్లకు గంతలతో జూడాల నిరసన

కోల్‌కతా ఘటనపై జిల్లావ్యాప్తంగా నిరసనగళం

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 18: కోల్‌కతా ఘటనపై జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరసన కార్యక్రమాలు ఆదివారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఎంజీఎం ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో జూనియర్ డాక్టర్లు కళ్లకు గంతలు కట్టుకొని కేంద్రం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాల తీరుపై నిరసన తెలిపారు. పీజీ వైద్య విద్యార్థిని హత్య చేసి పది రోజులు గడిచినా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకున్న సీఎం మమత ప్రభుత్వం తీరుపై జూనియర్ డాక్టర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంజీఎం నిరసన శిబిరంలో అభయ కాభాయ్ పేరుతో నల్లబ్యాడ్జీలతో రాఖీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఐద్వా) వరంగల్ జిల్లా కమిటీ నిరసన తెలిపింది. ఎంజీఎం ప్రధాన ద్వారం ఎదుట జిల్లా ఉపాధ్యక్షురాలు విజయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రత్నమాల మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంతో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని దయ్యబట్టారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

గిర్మాజీపేట/కాశీబుగ్గ/దుగ్గొండి: పశ్చిమ బెంగాల్‌లో పీజీ వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్(ఎస్ఐవో) సభ్యులు డిమాండ్ చేశారు. మండిబజార్ నుంచి పోచమ్మమైదాన్‌లోని రుద్రమదేవి విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ చౌరస్తాలో నిరసన తెలిపారు. వక్కల కుమార్, కొమ్ముల భిక్షపతి, చింత జోసెఫ్, కేదాసి ప్రేమ్‌సాగర్, బరిగెల యాకోబ్ పాల్గొన్నారు. దుగ్గొండి మండలం తిమ్మంపేటలో సీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు మోడెం శ్రీలత ఆధ్వర్యంలో నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకులు గంగబోయిన విజయ, బాషబోయిన అనిత, బక్కతట్ల శోభ, మమత, లక్ష్మి, స్వరుప, శ్వేత, స్వప్న పాల్గొన్నారు. అంతేకాకుండా నల్లబెల్లిలో అఖిలపక్షం నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్, మార్త మార్కండేయ, సట్ల శ్రీనివాస్‌గౌడ్, నాగెల్లి శ్రీనివాస్, వైనాల వీరస్వామి, బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పురం సతీశ్, తడుక వినయ్‌గౌడ్, ప్రమోద్, మనోహర్, శ్రీనివాస్, వెంకటేశ్, విజయ్, హరీశ్, దిలీప్, సతీశ్ పాల్గొన్నారు.

పీజీ వైద్య విద్యార్థిని హత్య హేయం

వరంగల్ : కోల్‌కతా ఘటన తనను కలిచి వేసిందని, ప్రాణాలు కాపాడే డాక్టర్లపై ఇలాంటి ఘటన హేయమైనదని మేయర్ గుండు సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. సభ్య సమాజం తలదించుకునే ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైద్యురాలి కుటుంబానికి దేశమంతా అండగా ఉంటుందన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకురావాలని కోరారు.

దుగ్గొండి : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీవోడబ్ల్యూ నేతలు

గుట్కా స్థావరాలపై పోలీసుల దాడులు

మట్టెవాడ, ఆగస్టు 18: మట్టెవాడ పరిధిలో గుట్కా, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం గుట్కా స్థావరాలపై దాడులు నిర్వహించారు. బీరజ్ కొలారియా అనే గుట్కా వ్యాపారి ఇంట్లో మట్టెవాడ పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ అధికారులు సోదాలు చేసి రూ. 95,560 విలువైన గుట్కా ప్యాకెట్లు, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు బీరజ్ కొలారియాను విచారణ కోసం మట్టెవాడ పోలీసులకు అప్పగించారు.

గొర్రెకుంటలో గుట్కాల పట్టివేత

గీసుగొండ: వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో అంబర్, గుట్కాలను టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. గొర్రెకుంటలోని కమర్షియల్ కాంప్లెక్స్‌తోపాటు హనుమాన్ జనరల్ స్టోర్, మహాదేవ జనరల్ స్టోర్‌లో రూ. 2,49,400 విలువైన గుట్కాలను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాజపురోటి చేతన్, ఖాజాసింగ్‌పై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. దాడుల్లో సీఐలు రవికుమార్, బాబులాల్ పాల్గొన్నారు.

మరియపురం అభివృద్ధిపై ప్రశంసలు

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ బాలిరెడ్డి

గీసుగొండ, ఆగస్టు 18: జాతీయ ఆదర్శ గ్రామమైన మరియపురం ప్రగతికి మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి కృషి, ఆయనకు మహిళా సంఘాల సభ్యులు అందించిన సహకారాన్ని ఆదివారం జామ్ మీటింగ్‌లో ప్రతినిధులు ప్రశంసించారు. రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా జాతీయస్థాయి రౌండ్ టేబుల్ జూమ్ మీటింగ్‌ను అకాడమీ ఆఫ్ గ్రాస్‌రూట్స్ స్టడీస్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ఇండియా(తిరుపతి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 'రాజీవ్‌గాంధీ విజన్ అండ్ మిషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఇన్ ద ట్వంటీ ఫస్ట్ సెంచరీ' అంశంపై నిర్వహించిన సమావేశంలో పలువురు కేంద్ర మాజీ మంత్రులు, ప్రముఖులు, మేధావులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరియపురం సాధించిన అభివృద్ధిని మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి వివరించారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న చల్లా ధర్మారెడ్డి

వివాహ వేడుకకు చల్లా హాజరు

గీసుగొండ, ఆగస్టు 18: వరంగల్ 15వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల రాజు-రజిత దంపతుల కుమార్తె వివాహంతోపాటు కీర్తినగర్ కాలనీలో జరిగిన పెళ్లిళ్లకు ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గద్దెబాబు, మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, నాయకులు సుంకరి శివకుమార్, బోడకుంట్ల ప్రకాశ్, గోలి రాజయ్య, నాగేశ్వర్‌రావు, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న ఏబీఎస్ఎఫ్ నాయకులు

'గురుకులంలో మెనూ పాటించాలి'

దుగ్గొండి, ఆగస్టు 18: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తూ ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గిర్నిబావిలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకులం వద్ద ఆదివారం పిల్లల తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ మాట్లాడుతూ ఉదయం నిర్ణీత సమయానికి అల్పాహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కరీమాబాద్, ఆగస్టు 18: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి కరీమాబాద్‌లోని బొమ్మలగుడి సమీపంలో కిందపడి మరణించారు. వ్యక్తికి ఫిట్స్‌తోపాటు గుండెపోటు రావడంతో మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 40 ఏళ్లు ఉంటుంది. స్థానికుల సమాచారం మేరకు మిల్స్‌కాలనీ పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచారు. 108 అంబులెన్స్ సకాలంలో రాలేదని స్థానికులు ఆరోపించారు. మూడు రోజుల క్రితం కూడా ఓ వ్యక్తికి ఫిట్స్ రావడంతో బొమ్మలగుడి సమీపంలో మరణించాడు.

యువశక్తి అధ్యక్షుడిగా గారె వెంకటస్వామి

రాయపర్తి, ఆగస్టు 18: కొత్త రాయపర్తిలోని యువశక్తి యువజన సంఘం పాలక మండలిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గారె వెంకటస్వామి, ఉపాధ్యక్షుడిగా గారె ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా గారె మధు. కోశాధికారిగా విష్ణు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు గారె వెంకటేశ్, మాచర్ల పరమేశ్వర్, గారె కుమార్, సందీప్, బాబు, గారె కృష్ణమూర్తి, కంజర్ల శ